PRGI NO: APTEL/26/A1204
డైలీ న్యూస్ పేపర్

# అగ్నిపరీక్షకు సిద్ధమైన కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్




భారత టీ20 కొత్త సారథి శ్రేయస్ అయ్యర్ తీవ్ర ఒత్తిడిలో మునిగిపోయాడు. వరుస ఓటములతో సతమతమవుతున్న టీం ఇండియా, ఇంగ్లాండ్ చేతిలో రెండో టీ20లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవడానికి, తన కెప్టెన్సీని నిరూపించుకోవడానికి మూడో టీ20 పోరులో జట్టులో కీలక మార్పులతో శ్రేయస్ అయ్యర్ బరిలోకి దిగబోతున్నాడు.భారత క్రికెట్ నియంత్రణ మండలి నమ్మకంతో అప్పగించిన టీ20 కెప్టెన్సీ బాధ్యతలు శ్రేయస్ అయ్యర్‌కు ముళ్లపాన్పులా మారాయి. అతని సారథ్యంలో టీం ఇండియా వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమి పాలుకావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఇటీవల ఐర్లాండ్ పర్యటనలో వరుసగా రెండు మ్యాచ్‌లు ఓడిపోయి పూర్తిగా వైట్‌వాష్ అయిన భారత జట్టు, ఇప్పుడు బలమైన ఇంగ్లాండ్ పర్యటనలోనూ అదే తడబాటును కొనసాగిస్తోంది. అయ్యర్ నాయకత్వంలో ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒకటి వర్షం వల్ల రద్దు కాగా, మిగిలిన మూడింటిలోనూ దారుణ పరాజయాలు ఎదురయ్యాయి. ఈ వరుస పరాజయాలతో కొత్త కెప్టెన్ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నప్పటికీ, జట్టు యాజమాన్యం అతనికి అండగా నిలుస్తూ కీలక సూచనలు చేస్తోంది. ఈ ఓటములకు శ్రేయస్ అయ్యర్ ఎక్కడా తలవంచకుండా, తదుపరి మ్యాచ్‌లో ఖచ్చితంగా పుంజుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఆ ఒక్క ఓవర్ కొంపముంచింది.. మ్యాచ్ అనంతరం కెప్టెన్ ఆగ్రహం..!

ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు ఓటమికి ప్రధాన కారణం బౌలింగ్ వైఫల్యమేనని స్పష్టమవుతోంది. ముఖ్యంగా స్పిన్నర్ రవి బిష్ణోయ్ వేసిన 17వ ఓవర్ మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసింది. ఆ ఒక్క ఓవర్లోనే అతను ఏకంగా 29 పరుగులు సమర్పించుకుని ఇంగ్లాండ్ జట్టుకు విజయాన్ని ప్లేటులో పెట్టి అందించాడు. మొత్తం నాలుగు ఓవర్ల కోటాలో రవి బిష్ణోయ్ ఓవర్‌కు 15 పరుగుల చొప్పున ఏకంగా 60 పరుగులు ఇచ్చి దారుణంగా విఫలమయ్యాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఈ ప్రదర్శనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వరుసగా నో బాల్స్ వేయడం, లైన్ అండ్ లెంగ్త్ తప్పి సిక్సర్లు, ఫోర్లు సమర్పించుకోవడం వల్లే చేతిలో ఉన్న మ్యాచ్ చేజారిపోయిందని అయ్యర్ బహిరంగంగానే మండిపడ్డారు. ఆ సమయంలో ఒక ఫాస్ట్ బౌలర్‌ను ఎంచుకుని ఉంటే ఫలితం వేరేలా ఉండేదని జట్టు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

మూడో టీ20లో పెను మార్పు.. తుది జట్టులోకి యువ కిరణం..!

ఈ నెల 7వ తేదీన ఇంగ్లాండ్‌తో జరగబోయే అత్యంత కీలకమైన మూడో టీ20 మ్యాచ్ కోసం భారత జట్టు మేనేజ్మెంట్ సంచలన నిర్ణయం తీసుకోబోతోంది. దారుణంగా విఫలమైన రవి బిష్ణోయ్‌ను తుది జట్టు నుండి తప్పించి, అతని యాదవ్‌ను రంగంలోకి దించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఐర్లాండ్ పర్యటనలో రెండో టీ20 మ్యాచ్‌లో అద్భుతమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్న ప్రిన్స్ యాదవ్‌కు, ఇంగ్లాండ్ పర్యటనలో ఇప్పటివరకు ఒక్క అవకాశం కూడా దక్కలేదు. ఈ నేపథ్యంలో రవి బిష్ణోయ్‌పై వేటు వేసి, ప్రిన్స్ యాదవ్‌ను తుది

# క్రికెట్ ఫ్యాన్స్‌కు అలెర్ట్.. భారత్-ఇంగ్లాండ్ మూడో టీ20 మ్యాచ్ సమయం మార్పు..




భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరగబోయే మూడో టీ20 మ్యాచ్ సమయం మారింది. రెండో టీ20 మ్యాచ్ ఇంగ్లాండ్‌లో పగటిపూట జరగడం వల్ల భారత కాలమానం ప్రకారం రాత్రి 7:00 గంటలకే ప్రారంభమైంది. కానీ నోటింగ్‌హామ్‌లోని ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా జరగబోయే మూడో మ్యాచ్‌ను డే-నైట్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్నారు. ఈ కారణంగా మ్యాచ్ సమయాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. జులై 7న జరగబోయే ఈ కీలక పోరు భారత కాలమానం ప్రకారం రాత్రి 10:00 గంటలకు ప్రారంభం కానుంది. అలాగే మ్యాచ్‌కు సంబంధించిన టాస్ రాత్రి 9:30 గంటలకు వేయనున్నారు. రాత్రి 7 గంటలకే మ్యాచ్ అనుకుని టీవీల ముందు కూర్చునే అభిమానులు ఈ కొత్త సమయాన్ని గమనించాల్సి ఉంటుంది.ఐదు మ్యాచ్‌ల ఈ టీ20 సిరీస్‌లో నిలవాలంటే భారత జట్టుకు ఈ మూడో మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది. మొదటి మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండా రద్దు కాగా, ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లాండ్ 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. ఒకవేళ మూడో మ్యాచ్‌లోనూ భారత్ ఓడిపోతే సిరీస్‌ను కైవసం చేసుకునే అవకాశాలు దాదాపు చేజారిపోతాయి. అందుకే ఒక రోజు విరామం తర్వాత బరిలోకి దిగుతున్న టీమిండియా.. ఎలాగైనా ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను 1-1తో సమం చేయాలని గట్టి పట్టుదలతో ఉంది. మరోవైపు ఇంగ్లాండ్ ఈ మ్యాచ్‌లోనూ గెలిచి తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకోవాలని చూస్తోంది.ఈ సిరీస్ టీమిండియా ఆ తాత్కాలిక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు ఒక పెద్ద సవాల్‌గా మారింది. కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత అయ్యర్ ఇప్పటివరకు ఒక్క విజయాన్ని కూడా అందుకోలేకపోయాడు. ఆయన నాయకత్వంలో భారత్ ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ ఆశించిన ఫలితాలు రాలేదు. మొదట ఐర్లాండ్ పర్యటనలో భారత్ 2-0తో సిరీస్ ఓడిపోగా, ఇప్పుడు ఇంగ్లాండ్ సిరీస్‌లో మొదటి మ్యాచ్ వర్షార్పణం, రెండో మ్యాచ్‌లో ఓటమి ఎదురయ్యాయి. ట్రెంట్ బ్రిడ్జ్‌లో జరగబోయే ఈ మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధిస్తే.. అటు సిరీస్ సమం అవ్వడమే కాకుండా, కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇదే మొదటి అంతర్జాతీయ విజయం అవుతుంది.

-రెండో టీ20లో ఓటమి ఎదురైనప్పటికీ, భారత జట్టులో పుంజుకునే సత్తా ఉన్న ఆటగాళ్లకు కొదవలేదు. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగంలో యంగ్ సంచలనం అభిషేక్ శర్మ, సీనియర్ బ్యాటర్ సంజూ శాంసన్, గత మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీపై భారీ అంచనాలు ఉన్నాయి. గత మ్యాచ్‌లో భారత బౌలర్లు చివరి ఓవర్లలో ధారాళంగా పరుగులు సమర్పించుకోవడంతో మ్యాచ్ చేజారింది. ఈ లోపాలను సరిదిద్దుకుని బౌలింగ్ విభాగం కూడా రాణిస్తే ట్రెంట్ బ్రిడ్జ్ పిచ్‌పై భారత్ ఖచ్చితంగా బౌన్స్ బ్యాక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సిరీస్ కీలక దశకు చేరడంతో జట్టులోని ప్రతీ ఒక్కరూ తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు.

అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజూ శాంసన్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, శివమ్ దూబే, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, సూర్యాన్ష్ షెడ్జ్ ఉన్నారు. గత మ్యాచ్‌లో సంజూ శాంసన్‌ను పక్కనబెట్టి వైభవ్‌కు అవకాశం ఇచ్చారు. అయితే

# గాయం వల్ల తప్పుకున్నాడా.. లేక ఫామ్ కారణమా



ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత తుది జట్టు ఎంపికపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌ను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించడంపై మాజీ క్రికెటర్, ప్రముఖ విశ్లేషకుడు సంజయ్ మంజ్రేకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన టీ20 వరల్డ్ కప్ 2026లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన ఆటగాడిని ఇలాంటి కీలక మ్యాచ్‌లో పక్కనబెట్టడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన అన్నారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న లాజిక్ ఏంటో అర్థం కావడం లేదంటూ సోషల్ మీడియా వేదికగా సెలెక్టర్లను ఎండగట్టారు.సంజయ్ మంజ్రేకర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ.. "15 ఏళ్ల యువ కుర్రాడు వైభవ్ సూర్యవంశీ భారత జెర్సీలో అరంగేట్రం చేయడం చూడటానికి చాలా బాగుంది. కానీ సంజూ శాంసన్ పరిస్థితి ఏంటి? అతడిని జట్టు నుంచి డ్రాప్ చేశారా? నాతో జోక్ చేస్తున్నారా! సంజూ ఏదైనా గాయం కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడని నేను భావిస్తున్నాను. ఒకవేళ అది నిజం కాకపోతే.. క్రికెట్ చరిత్రలోనే ఇది అత్యంత వింతైన సెలెక్షన్ అవుతుంది. ఒకవేళ వైభవ్‌ను జట్టులోకి తీసుకోవాలనుకుంటే, సంజూను కాకుండా నంబర్ 3 పొజిషన్‌లో అతడిని ఆడించాల్సింది" అని మంజ్రేకర్ ఘాటుగా విమర్శించారు.బీసీసీఐ ఈ మ్యాచ్‌లో భవిష్యత్తు స్టార్‌గా భావిస్తున్న 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. అయితే దీనికోసం టీ20 ఫార్మాట్‌లో ఎంతో అనుభవమున్న సంజూ శాంసన్‌ను త్యాగం చేయాల్సి వచ్చింది. వైభవ్ తన మొదటి మ్యాచ్‌లో భయం లేని బ్యాటింగ్‌తో రెండు భారీ సిక్సర్లు బాదినప్పటికీ, కేవలం 14 పరుగులకే అవుటై నిరాశపరిచాడు. అయితే సంజూ శాంసన్ ఇటీవలి కాలంలో సరైన ఫామ్‌లో లేకపోవడం కూడా ఒక కారణం కావచ్చని కొందరు విశ్లేషిస్తున్నారు. ఐర్లాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ, అలాగే ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లోనూ సంజూ తక్కువ స్కోరుకే అవుటయ్యాడు. ఈ క్రమంలోనే మేనేజ్‌మెంట్

# మళ్లీ అదే జోరు.. వారంలో బంగారం ధర ఎంత



గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు క్రమంగా దిగి వస్తున్న క్రమంలో ఉన్నట్టుండి మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత కొన్ని రోజులుగా దేశీయంగా పసిడి ధరలు రికార్డు స్థాయిలో పడిపోతుండటం ధరల నుంచి ఉపశమనం పొందుతున్న మహిళలకు ఇప్పుడు.. బంగారం, వెండి ధరలు నిరంతరం కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. ఈ వారం బంగారం ధర రూ.6,000కు పైగా, వెండి ధర రూ.17,000కు పైగా పెరిగింది. వీజశలో 10 గ్రాముల బంగారం ధర రూ.1.47 లక్షలకు, కిలో వెండి ధర రూ.2.40 లక్షలకుపైగా ఎగబాకింది. ఇప్పుడు బంగారం కొనడం తెలివైన పనా, లేక ధరలు తగ్గే వరకు వేచి ఉండాలా అన్నదే అతిపెద్ద ప్రశ్న.తాజాగా జూలై 5వ తేదీన బంగారం, వెండి ధరలను పరిశీలిస్తే. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,46,730 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,34,500 వద్ద కొనసాగుతోంది. ఇక వెండి విషయానికొస్తే కిలో ధర రూ.2,50,000 వద్ద ట్రేడవుతోంది.ఈ రోజు ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.1,46,880 ధరతో, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.1,34,650 ధరతో ఉంది. ఇక ముంబై, బెంగళూరు, కోల్‌కతా, హైదరాబాద్‌లలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.1,46,730 ధరకు, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.1,34,450 ధరకు అమ్ముడవుతోంది. అదే సమయంలో, చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.1,49,460 ధరతో, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.1,37,000 ధరతో లభిస్తోంది.

ఒక వారంలో బంగారం, వెండి ధరలు ఎంత పెరిగాయి?ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (×దీజీూ) ప్రకారం, ఈ వారం 24-క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,39,873 నుండి రూ.1,46,730కు పెరిగింది. ఇది సుమారుగా 6,857 పెరుగుదల. అదేవిధంగా, 22-క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,28,124 నుండి రూ.1,34,450కు పెరగగా, 18-క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,04,905 నుండి రూ.1,09,758కు పెరిగింది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో ర్యాలీ కొనసాగింది. జూలై 3 నాటి బంగారం ధర 10 గ్రాములకు రూ.1,04,905 నుండి టేడింగ్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ 1.30% పైగా పెరిగి 10 గ్రాములకు రూ.1,47,365కు చేరుకున్నాయి. సిల్వర్ ఫ్యూచర్స్ 1.62% పెరిగి కిలోకు రూ.2,37,499 వద్ద ముగిశాయి.

# మన దేశ బిలియనీర్ల ఆదాయం ఎంత?



భారతదేశానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీ వంటి వారు తమ నికర ఆస్తుల ) విలువతో నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. అయితే, ఈ బిలియనీర్లు ప్రతి నిమిషానికి ఎంత సంపాదిస్తున్నారో మీకు తెలుసా? ఊహకందని రేంజ్‌లో ఉండే వారి వార్షిక ఆదాయం, నిమిషానికి వచ్చే సంపాదన వివరాలు ఇవే:వ్యవస్థాపకుడైన దిలీప్ సంఘ్వీ ఈ జాబితాలో నిమిషానికి అత్యధిక ఆదాయం తో ముందున్నారు.నికర ఆస్తి విలువ: రూ.2.5 లక్షల కోట్లువార్షిక ఆదాయం: రూ.27,540 కోట్లునిమిషానికి సంపాదన: రూ.5.24 లక్షలు

2. ముఖేష్ అంబానీ (వీబనివంష్ట్ర చాఎఝఅఱ)

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ నికర ఆస్తుల పరంగా దేశంలోనే అత్యంత సంపన్నులలో ఒకరిగా ఉన్నారు.

నికర ఆస్తి విలువ: రూ.8.5 లక్షల కోట్లు
వార్షిక ఆదాయం: రూ.26,350 కోట్లు
నిమిషానికి సంపాదన: రూ.5 లక్షలు

3. గౌతమ్ అదానీ

అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడైన గౌతమ్ అదానీ వ్యాపార సామ్రాజ్యం వేగంగా విస్తరిస్తోంది.

నికర ఆస్తి విలువ: రూ.5 లక్షల కోట్లు
వార్షిక ఆదాయం: రూ.16,150 కోట్లు
నిమిషానికి సంపాదన: రూ.3.07 లక్షలు

4. శివ్ నాడార్ (రాష్ట్రఅజ చీఝఋతీ)

ప్రముఖ ఐటీ సంస్థ హెచ్‌సిఎల్ టెక్ (ఎజూ ుఎవష్ట్ర) వ్యవస్థాపకుడైన శివ్ నాడార్ కూడా నిమిషానికి లక్షల్లోనే ఆర్జిస్తున్నారు.

నికర ఆస్తి విలువ: రూ.2 లక్షల కోట్లు
వార్షిక ఆదాయం: రూ.11,000 కోట్లు
నిమిషానికి సంపాదన: రూ.2.1 లక్షలు

సూపర్ మార్కెట్ చైన్ ద్వారా రిటైల్ రంగంలో విప్లవం తెచ్చిన రాధాకిషన్ దమానీ సంపాదన కూడా భారీ స్థాయిలోనే ఉంది.

నికర ఆస్తి విలువ: రూ.2 లక్షల కోట్లు
వార్షిక ఆదాయం: రూ.10,200 కోట్లు
నిమిషానికి సంపాదన: రూ.2 లక్షలు

సాధారణ ప్రజలు నెలంతా కష్టపడినా సంపాదించలేని మొత్తాన్ని ఈ బిలియనీర్లు కేవలం ఒక్క నిమిషంలోనే ఆర్జిస్తుండటం గమనార్హం. అయితే వీరి వ్యాపారాలు విస్తరిస్తున్నకొద్దీ సంపాదన పెరుగుతుంటుంది.

# బ్యాంక్ అకౌంట్ ఉన్నవాళ్లకు గుడ్ న్యూస్.. ఆర్బీఐ కీలక ఆదేశాలు.. ఇక ఆ బాధ ఉండ




డిజిటల్ బ్యాంకింగ్ యుగంలో మన చేతిలో మొబైల్ ఉంటే చాలు.. బ్యాంకింగ్ పనులన్నీ చిటికెలో పూర్తవుతాయి. అయితే ఈ సౌలభ్యంతో పాటు కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంక్ యాప్‌లు, వెబ్‌సైట్ల రూపకల్పనలో వినియోగదారులను తప్పుదారి పట్టించే డార్క్ ప్యాటర్న్స్ పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి మోసపూరిత విధానాలకు స్వస్తి పలకాలని బ్యాంకులకు గడువు విధించింది.ఏమిటీ డార్క్ ప్యాటర్న్స్‌బ్యాంకింగ్ సేవలను వాడుకునేటప్పుడు మనకు తెలియకుండానే అదనపు ఛార్జీలు పడటం, అవసరం లేని ఇన్సూరెన్స్ లేదా సర్వీసులను పదేపదే పాప్ అప్‌ల ద్వారా చూపించడం, క్లిష్టమైన నిబంధనలతో గందరగోళానికి గురిచేయడం వంటి వాటిని డార్క్ ప్యాటర్న్స్ అంటారు. ఇవి వినియోగదారులను తప్పుదోవ పట్టించి, డబ్బులు ఖర్చు పెట్టేలా చేస్తాయి.ఆర్‌బీఐ కీలక ఆదేశాలు.. 2026 జూలై డెడ్ లైన్‌వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడానికి ఆర్‌బీఐ రెస్పాన్సిబుల్ బిజినెస్ కండక్ట్ అమెండ్మెంట్ డైరెక్షన్ 2026 ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది.బ్యాంకులు తమ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లలో ఉన్న అన్ని రకాల డార్క్ ప్యాటర్న్స్‌ను 2026 జూలై నాటికి పూర్తిగా తొలగించాలి.ఆర్థిక ఉత్పత్తులను ప్రచారం చేసేటప్పుడు వినియోగదారులను తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయకూడదు. ఏదైనా కొత్త సేవను అందించే ముందు లేదా అదనపు ఛార్జీ విధించే ముందు వినియోగదారుడి నుండి స్పష్టమైన అనుమతి తీసుకోవడం తప్పనిసరి.వినియోగదారులకు కలిగే లాభాలు:తాము తీసుకునే సేవలు, వాటి ఛార్జీల గురించి పూర్తి అవగాహన ఏర్పడుతుంది.తెలియకుండా జరిగే లావాదేవీలు ఆగిపోతాయి.పారదర్శకమైన విధానాల వల్ల బ్యాంకింగ్ వ్యవస్థపై కస్టమర్ల విశ్వాసం పెరుగుతుంది.ఈ నిర్ణయం డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత సురక్షితంగా, బాధ్యతాయుతంగా మార్చనుంది. వినియోగదారులు కూడా బ్యాంకింగ్ యాప్‌లను ఉపయోగించేటప్పుడు నిబంధనలను జాగ్రత్తగా చదవడం మంచిది.

# ఏంటీ అమ్మడు.. ఇది నువ్వేనా..? అప్పుడు చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు హీరోయిన్.



తెలుగు టెలివిజన్ రంగంలో , వెండితెరపై తన నటనతో, క్యూట్ లుక్స్‌తో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది యంగ్ బ్యూటీ ప్రణవి మానుకొండ (గ్రతీఘఋఘజఱ మీఘఅబనిశీఅఘ). చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత సీరియల్స్, వెబ్ సిరీస్‌లు, సినిమాలతో బిజీగా మారిన ఈ తెలుగు అమ్మాయి తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. బ్లాక్ కలర్ శారీలో ఆమె దిగిన అందమైన ఫొటోలు కుర్రకారు గుండెల్లో మంటలు రేపుతున్నాయి.సాంప్రదాయ కట్టులో వెస్ట్రన్ గ్లామర్ జోడించినట్లు ఉన్న ఈ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. సాధారణంగానే బ్లాక్ కలర్ దుస్తుల్లో ఎవరైనా సరే చాలా ప్రత్యేకంగా కనిపిస్తారు. ఇక

ప్రణవి మానుకొండ విషయానికి వస్తే, ఆమె ఎంపిక చేసిన ఈ నల్లటి శారీ ఆమె స్కిన్ టోన్‌కు పర్ఫెక్ట్‌గా సూట్ అయింది. సింపుల్ బ్లాక్ శారీకి గోల్డెన్ బోర్డర్ రావడం, దానికి మ్యాచింగ్‌గా స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించడం ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేసింది. దీనికి తోడుగా ఆమె పెట్టుకున్న పొడవాటి జుంకాలు, చేతికి వేసుకున్న గాజులు ఈ లుక్‌కు అదనపు ఆకర్షణగా నిలిచాయి. చిరునవ్వులు చిందిస్తూ ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.సాంప్రదాయ కట్టులో వెస్ట్రన్ గ్లామర్ జోడించినట్లు ఉన్న ఈ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. సాధారణంగానే బ్లాక్ కలర్ దుస్తుల్లో ఎవరైనా సరే చాలా ప్రత్యేకంగా కనిపిస్తారు. ఇక ప్రణవి మానుకొండ విషయానికి వస్తే, ఆమె ఎంపిక చేసిన ఈ నల్లటి శారీ ఆమె స్కిన్ టోన్‌కు పర్ఫెక్ట్‌గా సూట్ అయింది. సింపుల్ బ్లాక్ శారీకి గోల్డెన్ బోర్డర్ రావడం, దానికి మ్యాచింగ్‌గా స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించడం ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేసింది. దీనికి తోడుగా ఆమె పెట్టుకున్న పొడవాటి జుంకాలు, చేతికి వేసుకున్న గాజులు ఈ లుక్‌కు అదనపు ఆకర్షణగా నిలిచాయి. చిరునవ్వులు చిందిస్తూ ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్లను ఈ ఫొటోలను ప్రణవి తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకోగానే క్షణాల్లో వైరల్‌గా మారాయి. ఆమె అభిమానులు, నెటిజన్లు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. “బ్లాక్ శారీలో తెలుగు అందం అద్భుతంగా ఉంది”, “అచ్చమైన తెలుగింటి ఆడపిల్లలా మెరిసిపోతున్నావు”, “సింప్లిసిటీకి కేరాఫ్ అడ్రస్” అంటూ కామెంట్ల రూపంలో ప్రశంసలు గుప్పిస్తున్నారు. గ్లామర్ డోస్ పెంచినప్పటికీ, ఎక్కడా శృతిమించకుండా ఎంతో హుందాగా ఈ ఫొటోషూట్ ఉండటంతో అందరి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ

# రెండేళ్లు దూరంగా ఉన్నా.. క్షమించండి..



లెనిన్ చిత్రం ప్రి-రిలీజ్ ఈవెంట్లో యువ నటుడు అఖిల్ అక్కినేని ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. చాలా కాలం తర్వాత అడియన్స్ ముందుకు వస్తున్న ఆయన.. తన మాటలతో ఆకట్టుకున్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా తాను ప్రేక్షకులకు దూరంగా ఉన్నానని, వారిని కమ్యూనికేట్ చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. వైజాగ్‌లో జరిగిన ఒక ఈవెంట్‌లో, అలాగే ఈ ప్రి-రిలీజ్ వేడుకలో కూడా దీనికి క్షమాపణలు కోరారు. “ఇవాళ ఒక పాజిటివ్ మైండ్ సెట్ తో వచ్చాను, అది లెనిన్” అని ఆయన అన్నారు. తనను ప్రేక్షకులు తమ ఇంటి బిడ్డగా భావించి, ఇంటికి తీసుకెళ్లిపోవాలని కోరారు. అప్పుడే తాను సంతోషంగా ఉంటానని, ఆ ప్రయత్నమే లెనిన్ అని స్పష్టం చేశారు. ఈ చిత్ర దర్శకుడు మురళి కిషోర్ గురించి మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం ఆయనను కలిసినప్పుడు చెప్పిన అద్భుతమైన కథ తన మనసులో రన్ అవుతున్న బాధ, ప్రయాణాన్ని ప్రతిబింబించిందని అఖిల్ అన్నారు. కథ వినగానే మురళిని కౌగిలించుకుని, ఈ కథను ఇంకెవరితోనూ చేయవద్దని కోరినట్లు గుర్తు చేసుకున్నారు. మురళి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ కృతజ్ఞతను జూలై 10న లెనిన్ చిత్రం ద్వారా చూపుతామని హామీ ఇచ్చారు.చిత్ర నిర్మాత వంశీతో తన అనుబంధాన్ని వివరిస్తూ, రెండు సంవత్సరాల క్రితం తాము పార్ట్‌నర్స్‌గా కలిసి ఒక గొప్ప సినిమా చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. కేవలం హిట్ కొట్టడం లేదా బ్లాక్‌బస్టర్ సాధించడం మాత్రమే కాకుండా, అందరికీ ఒక మంచి సినిమాను, కొత్త అనుభూతిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఈ ప్రయాణంలో ఎంతోమంది చేతులు కలిపారని, వారి కృషే ఈరోజు తనను ఈ వేదికపై వర్క్ సాటిస్ఫాక్షన్‌తో నిలబెట్టిందని అన్నారు. ఎడిటర్ నవీన్ నూలి, కొరియోగ్రాఫర్లు, ఏడీలు, డీఓపీ లియోన్ బ్రిట్టో వంటి అనేక మంది చిత్ర బృంద సభ్యుల కృషిని ప్రశంసించారు.సంగీత దర్శకుడు తమన్ సినిమాకు ప్రాణం పోశారని, గత రెండు మూడు రోజులుగా బ్యాక్

# ఒకే ఒక్క సినిమాతో కుర్రాళ్లను కట్టిపడేసింది.



ఓరి దేవుడా సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది క్యూట్ బ్యూటీ మిథిలా పాల్కర్.. ఈ సినిమాలో మిథిలా అందంతో , క్యూట్ స్మైల్ తో స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. తన స్మైల్ తో అభిమానులను మాత్రం గట్టిగానే సంపాందించి ఈ ముంబై ముద్దుగుమ్మ. తెలుగులో ఈ చిన్నది ఒకే ఒక్క సినిమా చేసింది. చేసింది ఒక్క సినిమానే కానీ కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారింది ముద్దుగుమ్మ మిథిలా పాల్కర్.

పాల్కర్ 2014లో మరాఠీ భాషా షార్ట్ ఫిలిం మజా హనీమూన్‌లో తొలిసారిగా నటించింది.అలాగే ఈ బ్యూటీ హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. సినిమా కట్టి బట్టి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది మిథిలా పాల్కర్. మరాఠీలో మురాంబ అనే సినిమాతో మెప్పించింది. ఈ సినిమాకు గాను ఫిల్మ్‌ఫేర్ మరాఠీ అవార్డు గెలుచుకుంది ఈ సుందరి. పాల్కర్ 2014లో మరాఠీ భాషా షార్ట్ ఫిలిం మజా హనీమూన్‌లో తొలిసారిగా నటించింది.అలాగే ఈ బ్యూటీ హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. సినిమా కట్టి బట్టి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది మిథిలా పాల్కర్. మరాఠీలో మురాంబ అనే సినిమాతో మెప్పించింది. ఈ సినిమాకు గాను ఫిల్మ్‌ఫేర్ మరాఠీ అవార్డు గెలుచుకుంది ఈ సుందరి. సినిమా అభిమానులకు ‘కారవాన్’, వెబ్ ప్రియులకు ‘లిటిల్ థింగ్స్’ తెలిస్తే.. మిథిలా పాల్కర్ తెలిసినట్టే! ఆమె నటనకు ఎంత మంది ఫ్యాన్స్ ఉన్నారో.. ఆమె ఫ్యాషన్‌కూ అంతేమంది ఫాలోవర్స్ ఉన్నారు. సినిమాలతోనే కాదు వెబ్ సిరీస్ లతోనూ ఆకట్టుకుంది మిథిలా పాల్కర్. అలాగే 4వ ఫిల్మ్‌ఫేర్ అవార్డులు మరాఠీ, ఐరీల్ అవార్డ్స్ 2019, క్రిటిక్స్ ఛాయిస్ టెలివిజన్ అవార్డులు, ఫిల్మ్‌ఫేర్ ాబు అవార్డులు అందుకుంది మిథిలా పాల్కర్. సినిమా అభిమానులకు ‘కారవాన్’, వెబ్ ప్రియులకు ‘లిటిల్ థింగ్స్’ తెలిస్తే.. మిథిలా పాల్కర్ తెలిసినట్టే! ఆమె నటనకు ఎంత మంది ఫ్యాన్స్ ఉన్నారో.. ఆమె ఫ్యాషన్‌కూ అంతేమంది ఫాలోవర్స్ ఉన్నారు. సినిమాలతోనే కాదు వెబ్ సిరీస్ లతోనూ ఆకట్టుకుంది మిథిలా పాల్కర్. అలాగే 4వ ఫిల్మ్‌ఫేర్ అవార్డులు మరాఠీ, ఐరీల్



# ఏంటి మేడమ్.. ఇది మీరేనా!

పై ఫొటోలో ఉన్నదెవరో గుర్తు పట్టారా? ఈ తరం జనరేషన్ అయితే ఈ బ్యూటీని గుర్తు పట్టడం కొంచెం కష్టమే. పాత సినిమాలు బాగా చూసే వారైతే సులభంగా గుర్తు పట్టేసి ఉంటారు. అందులోనూ 1990-2000 జనరేషన్ ఆడియెన్స్ కు ఈ ముద్దుగుమ్మ బాగా పరిచయం. గతంలో తెలుగుతో పాటు పలు దక్షిణాది భాషల్లోనూ స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన ఈ అందాల తార ఇప్పుడు సహాయక నటిగా రాణిస్తోంది. అదే క్రమంలో సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు తన సినిమాలు, షూటింగ్స్, షోలు, ఇతర వ్యక్తిగత విషయాలను పంచుకుంటుంది. అంతేకాదు గ్లామరస్ ఫోటోషూట్స్‌తోనూ అలరిస్తుంటుంది. అలా తాజాగా ఓ ఫొటో షూట్ లో పాల్గొని అందుకు సంబంధించిన పిక్స్ ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. అంతే క్షణాల్లో ఒక్కసారిగా ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. ఎక్కువగా చీర, పంజాబీ డ్రెస్సులో కనిపించే ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు మాత్రం రిప్డ్ జీన్స్ (చిరిగిన) ప్యాంట్, వెరైటీ షర్ట్ ధరించి ఫొటోలకు పోజులిచ్చింది. దీంతో నెటిజన్లు ఆశ్చర్యపోయారు? ఏంటి మేడమ్ ఇది మీరేనా? అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మరి ఈ హీరోయిన్ ఎవరో గుర్తు పట్టారా?50 ఏళ్లు దాటినా 20 ఏళ్ల హీరోయిన్ లా కనిపిస్తోన్న ఈ ముద్దుగుమ్మ మరెవరో కాదు సిమ్రాన్. ఒకప్పుడు దక్షిణాదిలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన ఈ ముద్దుగుమ్మ కెరీర్ పీక్స్ లో ఉండగానే పెళ్లీ చేసుకుంది. దీపక్ బగ్గాతో కలిసి వైవాహిక బంధంలోకి అడుగు పెట్టింది. ప్రస్తుతం ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు. కాగా ఇప్పుడు పిల్లలు బాగా పెద్దవడంతో మళ్లీ సినిమాలు చేస్తోంది సిమ్రాన్. సహాయక నటిగా బిజీ బిజీగా ఉంటోంది. గతేడాది శబ్దం, టూరిస్ట్ ఫ్యామిలీ, గుడ్ బ్యాడ్ అగ్లీ వంటి సూపర్ హిట్ సినిమాల్లో నటించిన సిమ్రాన్ ప్రస్తుతం రజనీకాంత్ ధర్మన్ సినిమాలో కనిపించనుంది. ఇప్పుడీ ఫొటో షూట్ కూడా రజనీ సినిమా కోసమే చేసినట్లు తెలుస్తోంది.

# మహేష్ బాబు ఇచ్చిన వాయిస్ ఓవర్ వెలకట్టలేనిది.



సూపర్‌స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, ప్రముఖ దర్శకుడు వెంకటేష్ మహా దర్శకత్వంలో, వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సైకాలజికల్ థ్రిల్లర్ ‘రావు బహదూర్’ చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నారు. వెంకటేష్ మహా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏంఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి, అనురాగ్ రెడ్డి ఒ శరత్ చంద్ర నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, పాటలు, టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. ‘రావు బహదూర్’ చిత్రం జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సత్యదేవ్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.సినిమా చూసిన తర్వాత చాలా నమ్మకం వచ్చింది. మేము సినిమా మొదలుపెట్టినప్పుడు “మునుపెన్నడూ చూడని విధంగా తెలుగు సినిమా” అనే ట్యాగ్‌లైన్‌ను అనుకున్నాము. మహేష్ బాబు గారు ఈ సినిమా చూసిన తర్వాత కూడా అదే ట్యాగ్‌లైన్ చెప్పారు. ఇప్పటివరకు సినిమా చూసిన ఫిలిం మేకర్స్ కూడా “మునుపెన్నడూ చూడని తెలుగు సినిమా” అని చెబుతున్నారు. ఇదంతా మాకు సినిమా చూసిన తర్వాత వచ్చిన నమ్మకమే. ఇది కంప్లీట్ సైకాలజికల్ డ్రామా. మ్యాజికల్ రియలిజం, డార్క్ కామెడీ సబ్‌జానర్స్‌గా ఉంటాయి. ఏదైనా మెటాఫర్‌ను విజువల్‌గా చేసి చూపించడం మ్యాజికల్ రియలిజం. కాకపోతే, కొన్నిసార్లు ఇది హారర్‌లా అనిపించవచ్చు. టీజర్‌లో మీరు వేర్లు వెంటాడుతున్న విజువల్ ఒకటి చూసి ఉంటారు. మీరు థియేటర్‌లో చూస్తున్నప్పుడు అది ప్రేక్షకులకు చాలా క్లియర్‌గా అర్థమవుతుంది.ఈ కథ అనుకున్నప్పుడే మీ క్యారెక్టర్ మేకప్ ఇంత ఛాలెంజింగ్‌గా ఉంటుందని అనుకున్నారా అన్న ప్రశ్నకు జవాబిస్తూ.. మనం మామూలుగా చేసే సినిమాల కంటే 300 శాతం ఎక్కువగా ఈ సినిమాకు కష్టపడాలని తెలుసు. అలాగే ఇది హెవీ మేకప్ సినిమా అని కూడా తెలుసు. కమల్ హాసన్ గారు, సూర్య గారు, విక్రమ్ గారు ఇలాంటి హెవీ మేకప్ సినిమాలు ప్రయత్నిస్తుంటారు. అది చూస్తున్నప్పుడు నేను కూడా ఎప్పుడైనా అలాంటి సినిమా

# ఊరు నుంచి ఆ హీరోకి తలకాయ కూర పంపించా.



తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకున్న నటుడు రచ్చ రవి. జబర్దస్త్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారిపోయాడు రచ్చ రవి. నందమూరి బాలకృష్ణతో జబర్దస్త్ రచ్చ రవికి ఏర్పడిన అనుబంధం, ఆయన వ్యక్తిత్వంపై రవి గతంలో ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బాలయ్యతో తనకున్న ప్రత్యేకమైన జ్ఞాపకాలను, ఆయన పట్ల తనకున్న గౌరవాన్ని పంచుకున్నారు. రవి మాట్లాడుతూ.. రవి బాలకృష్ణకు ప్రత్యేకంగా తన స్వగ్రామం నుంచి ప్రేమగా తలకాయ కూర పంపిన ఘటనతో వారి బంధం మరింత బలపడిందని. బాలయ్య ఆ కూరను మెచ్చుకుంటూ, బాలయ్య తనకు స్వయంగా ఫోన్ చేసి, “టిఫిన్లో తిన్న, లంచ్లో తిన్న, ఫ్రిడ్జ్లో పెట్టుకొని మరీ తిన్న రవి. టేస్ట్ చాలా బాగుంది. అమ్మకు చెప్పు. అమ్మ దీవెనలు నాకు, నా దీవెనలు నీకు ఎప్పుడూ ఉంటాయి” అని చెప్పడం రవిని ఎంతగానో ఆశ్చర్యపరిచిందట. ఒక పెద్ద స్టార్ స్వయంగా ఇలా ఫోన్ చేసి అభినందించడం, ఆశీర్వదించడం రవికి జీవితంలో మరిచిపోలేని అనుభూతినిచ్చిందని తెలిపాడు.ఆ తర్వాత, దుబాయ్‌లో జరిగిన ఐఫా అవార్డుల వేడుకలో బాలకృష్ణ తనను “రచ్చ రవన్న” అని పిలవడం రవికి ఇంకో అద్భుతమైన క్షణంగా నిలిచిందని అన్నారు. “ఆయనకున్న హోదాకు నన్ను రవి అనొచ్చు, ఒరేయ్ అనొచ్చు, తమ్ముడు అనొచ్చు. కానీ బాలయ్య బాబు గారి నోట్లోకెళ్ళి రచ్చ రవన్న అని పిలిపించుకుంటే ఎట్లుంటది అన్న?” అని రవి ఆనందంగా పంచుకున్నారు. ఈ సంఘటన బాలకృష్ణ అందరి పట్ల చూపించే అపారమైన గౌరవానికి నిదర్శనమని రవి తెలిపారు.భగవంత్ కేసరి సినిమా షూటింగ్ సమయంలో బాలకృష్ణ ప్రదర్శించిన క్రమశిక్షణ, వినయం రవిని ఎంతగానో ఆకట్టుకున్నాయట. రాత్రిపూట షూటింగ్‌లు అయినప్పుడు, తెల్లవారుజామున రెండు గంటలకు కూడా, బాలకృష్ణ వెళ్లే ముందు డైరెక్టర్ అనిల్ రావిపూడి, నటి కాజల్, కెమెరామెన్‌కి చెప్పి, వారి అనుమతి తీసుకుని వెళ్లేవారట. “రచ్చ రవన్న ఎక్కడ ఉన్నాడు అని అడిగి, నేను వెళ్లొస్తా, మళ్ళీ నేను మూడన్నరకే లేవాలి” అని చెప్పి వెళ్లడం ఆయన ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. ఈ సంఘటనల ద్వారా బాలయ్య ఎంత పద్ధతిగా, మర్యాదగా ఉంటారో రవి తెలిపారు. సాధారణంగా బాలకృష్ణ గురించి వినే అనేక విషయాలు నిజం కాదని, స్వయంగా కలిశాక ఆయన మర్యాద, క్రమశిక్షణ తనను

“This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151.